# మూడో తప్పు

గంటి రమాదేవి

నా పేరు రేఖ—"మీ సాయం కోరివచ్చాను—"

ప్రొఫసర్ హోరేన్‌దా ఆమెకేసి పరిశీలనగా చూసాడు. ముప్పై ఏళ్ళ వయసుంటుంది... స్త్రీ పరిపూర్ణ యౌవనవతిగా కనపడే వయసది. టీన్‌ఏజ్‌లో ఆడపిల్లలు,గడక్రరలా, డబ్బెత్తు మాసం లేకుండా, గొట్టాలల్లా వుంటారు. ఈ వయసులో అన్ని అవయవాలు నిండుగా, పొంగుగా వుంటాయి.

ఆమె నీలం పువ్వులున్న తెల్లచీరె కట్టుకుంది. తల మన్నగా దువ్వి వెనకాల బర్మాబన్ వేసింది. కంటికిసన్నటికాటుక రేఖ.

"మీరు సైకాలజీ, హిప్నాటిజం, క్లైయిర్‌వాయిన్స్ లాటివి. బాగా చదువుకున్నారని విన్నాను. నేనో చిత్రమైన సమస్యతో బాధపడుతున్నాను"

ప్రొఫసర్ హోరేన్‌దా సన్నగా నవ్వుకున్నాడు. సైకాలజీ ఇత్యాది పదాలకు సరియైన అర్ధం తెలియదు చాలా మందికి. పత్రికల్లో చదివిన విషయాలు చిలుక పలికినట్టు పలుకుతారు.

ప్రొఫెసర్ మళ్ళీ చూశాడు ఆమెవైపు.

చిలుక నోటి ఎరుపును గుర్తుచేస్తూ వుంది రేఖ చిన్నవోరు.

"చెప్పండి— ఏమిటి మీ సమస్య?—"

రేఖ కొంచెం సేపు తర్జనభర్జన పడినట్టు అయి మొదలుపెట్టింది.

"నాకు పెళ్ళయ్యేసరికి ఇరవై రెండేళ్ళు... మా వారికి ముప్పై ఏడు... పదిహేనేళ్ళ తేడా వుంది మా ఇద్దరిలో. వయసు పెద్దయినా, ఇలాటి సంబంధం దొరకదని మా వాళ్ళు ఈ సంబంధం సెటిల్ చేసారు. నాలుగయిదు ఏళ్ళు చీకూ చింతా లేకుండా గడిచిపోయింది. ఆ తర్వాత మా పెద్దవాళ్ళు "వర్రీ" అవడం మొదలుపెట్టారు.

ప్రొఫసర్ హోరేన్, అక్కడక్కడా నెరిసిన పిల్లిగడ్డాన్ని సవరించుకుంటూ వింటున్నాడు.

"మాకు పిల్లలు కలగరేమోనని భయం పట్టుకుంది, వాళ్ళకే... ఆరు నెలలు ఎలాగో నెట్టుకొచ్చాం... ప్రెషర్ ఎక్కువవడంతో మెడికల్ టెస్టుకు వెళ్ళాం... ఆ టెస్టులో తెలిసింది..."

ప్రొఫెసర్ గదిలో టెలిఫోను మ్రోగింది.

"హలో" అన్నాడు ప్రొఫసర్!

"... ... ..."

"అమిత్ ఇంటికి వెళితే వెళ్ళు... కాని త్వరగా రా—" అని పెట్టేశాడు.

అది హోరేన్ దా భార్య అమృతా చేసింది.

మళ్ళీ చెప్పడం ప్రారంభించింది రేఖ.

"మెడికల్ టెస్టులో మా వారికి "స్పెర్మటోజోవా మొటిలిటీ" తక్కువగా వుందని చెప్పారు. నాకు అర్ధంకాక అడిగాను. వాళ్ళు తెలుగులో చెప్పారు. జీవ కణాలలో ఉత్సాహం లేదని. నేను అడిగాను "ఎందువల్ల—" అని. మా వారిని పరీక్ష చేసిన డాక్టర్ నవ్వి అన్నాడు— కోడె దూడ గంతులేసినట్టు, ఆబోతు వెయ్యగలదా— అది వయసు మహిమ—"

ఈ విషయం మా ఇద్దరికే తెలుసు— డాక్టర్ అన్నాడు భయపడక్కర్లేదు... డైట్ అండ్ ఓవులేషన్ సింకర్నైజ్ చేసి ఫలితాలు సాధించవచ్చని చెప్పాడు. కాని దానికి నేను మాత్రం వస్తే చాలన్నాడు.

అందరూ పల్లెలనుంచి పట్నాలకు, పట్నాలనుంచి నగరాలకు వెళతారు పెద్ద పెద్ద వైద్య పరీక్షలకు. కాని మా డాక్టరు నగరంలో లేడు— ఓ పెద్ద పట్నంలో వున్నాడు. ఆరు గంటల రైలు ప్రయాణం— మా నగరంనుంచి.

ప్రొఫసర్ హోరేన్ దా జాగ్రత్తగా వింటూ, పాయింట్లు నోటుచేసుకుంటున్నాడు.

రేఖ మళ్ళీ చెప్పడం ప్రారంభించింది.

"పిల్లలు కలగరేమో అన్న భయం నాకూ సడన్‌గా పట్టుకుంది. ఆశించినది దొరికితే దానికి విలువుండదు. అనుకోనిది దొరకదు అని తెలిసినప్పుడు కొత్తగా ఆశపుడ్తుంది. అది యావగా మార్తుంది. ఆ భయమే, ఆ ఆశే నన్ను మా డాక్టరున్న పట్నానికి తోసుకెళ్ళింది. ఆ వూర్లో మా పెద్ద

●●●

ఏమీ తోచక ఇల్లంతా తిరుగుతూ, హరీష్ గదిలోకి వెళ్ళాను. గోలగా ఇంగ్లీషు మ్యూజిక్. మైకేల్ జాక్సన్ ఆడా మగా కాని ఫొటోలు, మెడొన్నా "సెక్స్" ఫొటోలు... అదో లోకం.

●●●



నాన్నగారి అబ్బాయి వున్నాడు. వెటర్నరీ డాక్టర్... బసకీ, వసతికీ కొరతలేదు... అయితే అక్కడే అనుకోని ఘోరం జరిగిపోయింది—''

రేఖ కంటిలో సన్నటి కన్నీటి పొర ఏర్పడింది.

ప్రొఫెసర్ హోరేస్ దా సానుభూతిగా చూసి అడిగాడు. ''ఏమయింది?—''

రేఖ గొంతు వణికింది సమాధానం చెప్పేటప్పుడు—

''మీకు పిల్లలున్నారా ప్రొఫెసర్?—'' అడిగిందామె. హోరేస్ దా వులిక్కి పడ్డాడు.

''వున్నాడు. రెండేళ్ళ కొడుకు ప్రాంతీకోదా—''

రేఖ గబుక్కున అంది— ''నేనిప్పుడు గర్భవతిని—'' ప్రొఫెసర్ హోరేస్ ఆలోచనల్లో ఎక్కడికో వెళ్ళినట్టు కనపడ్డాడు.

''ఈ గర్భం వుంచుకోవాలా వద్దా అన్న సందిగ్ధంలో పడ్డాను—'' రేఖ గొంతు గద్గదమైంది—'

''ఎందుకలా అనుకుంటున్నారు?—''

''చెప్పాను కదా— పెదనాన్నగారి కొడుకింట్లో అనుకోనిది జరిగిందని... వాళ్ళది పెద్ద ఇల్లు... ఆ ఇంట్లో వుండేది నలుగురే— వెటర్నరీ డాక్టరయిన మా పెద్ద నాన్నగారి కొడుకు ఆయన భార్యా— ఇద్దరూ నలభై అయిదు దాటిన వాళ్ళే... ఆయన కొడుకు హరీష్— ఇరవై అయిదేళ్ళుంటాయి. రెండో వాడికి పదేళ్ళుంటాయి.

నే వెళ్ళిన రోజు ఏమీ తోచక ఇల్లంతా తిరుగుతూ, హరీష్ గదిలోకి వెళ్ళాను. గోలగా ఇంగ్లీషు మ్యూజిక్. మైకేల్ జాక్సన్ ఆడా మగా కాని ఫోటోలు, మెడొన్నా ''సెక్స్'' ఫోటోలు... అదో లోకం... అక్కడ తలుపు మీదున్న స్టిక్కర్ చూసి వులిక్కి పడ్డాను—''BEWARE! HERE IS A RAPIST'' అని వుంది.

నేను అవాక్కయి చూసేలోగా హరీష్ లోపలకు వచ్చాడు. నా కన్నా అడుగు ఎక్కువ పొడవు. స్టోన్ వాష్డ్ జీన్స్— రఫ్‌గా గడ్డం. చొక్కా నిర్లక్ష్యంగా వదిలేసాడు. ఛాతీ మీద నల్లటి వెంట్రుకలు గుబురుగా.

''హాయ్! ఆంటీ— బాగుందా—'' అన్నాడు ఫాస్టుగా.

''ఆ—'' అన్నాను పరధ్యానంగా.

''యూ ఆర్ ఫెంటాస్టిక్'' అన్నాడు నన్ను తినేసేలా చూస్తూ.

నేను బెరుగ్గా బయటకు వచ్చేసాను. కన్ను కొట్టేడేమోనని నా అనుమానం.

భోజనాలయిన తర్వాత నాకు కేటాయించిన గదిలో పడుకున్నాను.

క్రొత్త స్థలం వల్ల నిద్ర రావడంలేదు.

అర్ధరాత్రి అయివుంటుంది...

నా గదిలో అలికిడి అయింది...

పడుకునే ముందు బోల్టు పెట్టే పడుకున్నాను.

దొంగేమో— నేను కదలకుండా పడుకున్నాను..

మసక వెలుతురుకు నా కళ్ళు అలవాటు పడ్డ తర్వాత చూసాను.

నా దగ్గరగా వుంది ఆ ఆకారం.

మరీ దగ్గరయింది.

సడన్‌గా ఆ వ్యక్తి నా నడుము క్రింద చెయ్యివేసి

అవలీలగా నన్ను గాలిలోకి లేపాడు... చేతులతో చుట్టేసాడు. కఠిన పాషాణంలాటి తన రొమ్ముకు నన్ను గట్టిగా హత్తుకున్నాడు.

చేతికి కట్టుకున్న మల్లెపూలను తిప్పి తిప్పి వాసన చూసినట్టు నా ముఖాన్ని తిప్పి తిప్పి ముద్దులు కురిపించాడు.

ఈ హఠాత్సంఘటనకు నాకు నోట మాట రాలేదు— చాలా వేగంగా ఆలోచించుకునే వ్యవధి లేకుండా జరిగిపోతున్నాయి సంఘటనలు.

నాకు ఓ మాదిరి స్పృహ వచ్చేసరికి నన్ను అవలీలగా ఎత్తుకున్న ఆ ఆకారం బరువుగా నాలో కదులుతూ వుంది.

అరవాలనుకున్న నోరు మూసేసింది స్పందించి న శరీరం. ఎండి బీటలు వారిన బీడుభూమి, తొలకరి జల్లుకు పులకరించినట్టు నా వళ్ళు జలదరించింది. ఏదో అద్భుతమైన అనుభూతి... అనుభవం, అంతరాత్మను జయించింది.

నాకు తెలియని మైకం ఆవహించింది— అలాగే నిద్రపోయాను. భళ్ళున తెల్లవారింది. ఆ వెలుగులో నన్ను చూసుకుని నేనే సిగ్గుపడ్డాను— నా బట్టలు దూరంగా ఎక్కడో వున్నాయి.

బ్రేక్‌ఫాస్టు టేబులు దగ్గర, హారీష్ నాకేసి అదోరకంగా చూస్తూ వుంటే నాకు అనుమానం వచ్చింది. చీకట్లో నాలో కరిగించిన ఇనుప లోహపు ప్రవాహపు అనుభూతి ఇచ్చినది ఇతడేనా! నమ్మలేక పోయాను—

"అంటే— మెకానికల్‌గా చెయ్యకూడదు కొన్ని పనులు. ప్రకృతి ప్రేరేపించిన పనుల్లో ఆనందం వుంది—"

హారీష్ నాకు మాత్రం వినపడేటట్టు అన్నాడు.

నా అనుమానం రూఢ అయింది— ఇతనే— రెండోరోజు రాత్రి!

బలంగా తలుపులు మూసి పడుకున్నాను. బోల్టులు, గడియలు వేసి పడుకున్నాను—

నిద్రరాలేదు— దొర్లుతున్నాను— శరీరంలో అలారం మ్రోగి అల్లరి చేస్తున్నట్టు అనిపిస్తోంది రాత్రి పెరుగుతున్న కొద్దీ—

హఠాత్తుగా లేచి తలుపు గడియ నెమ్మదిగా తెరిచాను.

మంచం మీద తెరిచిన పుస్తకంలా పడుకున్నాను. హారీష్, మరెవ్వరో పుస్తకం చదువుకుంటాడు? ఆశ— నిరాశల మధ్య వూగులాడుతూ వుండగా— ఎవరో నన్ను నడుము దగ్గర పట్టుకుని పైకి లేపారు.

ఆనందంగా అతుక్కుపోయాను...

అప్పుడు నాకు నా భర్తా, నా వాళ్ళు, ఎవరూ గుర్తు రాలేదు నా శరీరం కొన్ని అంగుళాలకు కుంగిపోయి, అదే విశ్వమంత విశాలంగా మారింది.

... ... ...

అరగంట తర్వాత అతను వెళ్ళిపోతూంటే అన్నాను— "ప్లీజ్— దయచేసి నువ్వెవ్వరో చెప్పకు— లైటు వెయ్యకు—"

మరో రాత్రి అలాగే గడిచింది... ఆ రాత్రి తలుపు దగ్గరగా వేసే వుంచాను— నాకు తెలుసు నేను చేస్తున్నది తప్పని. నేను టీనేజ్ పిల్లని కాదు— అయినా— ఎందుకో—

డాక్టరు పరీక్ష పూర్తిచేసి ఏవో సలహాలిచ్చాడు... మళ్ళీ నెల మెన్సెస్‌కు రెండు మూడురోజులు ముందు రమ్మన్నాడు. సరే అని బయలుదేరాను.

ఇంటికి వచ్చిన నాకు ఆ మూడు రాత్రులే గుర్తుకు రాసాగాయి. తియ్యగా నరాల మూలుగు. మళ్ళీ నెల ఎప్పుడొస్తుందా అని చూడసాగాను.

ఆరోజు రానే వచ్చింది— ఆనందంగా రైలెక్కాను...

అదే గది ఇచ్చారు నాకు— చీకటి పడుతూంటే చాలా ఎక్సయిటింగా వుంది.

ఆ రాత్రి— నా ఆశ నిరాశ కాలేదు.



భర్త

"మరి... నీకు ఎలాంటి భర్త కావాలి వద్మా?"

"ప్రేమించే భర్త కావాలి"

"పిచ్చిమొహమా? ఎవరన్నా పెళ్లి చేసుకునే భర్త కావాలని అంటారు కానీ, ప్రేమించేభర్త కావాలని కోరుకుంటారా?"

???!

—సాయిగంగాధర్ చామర్తి
(విజయవాడ)

మర్నాడు డాక్టర్ టెస్టు చేసి, "కంగ్రాచ్యులేషన్స్" అన్నాడు.

నాకు అర్థమయింది— నా క్షేత్రంలో బీజం మొలకెత్తింది. కాని ఆ బీజం పరాయి వ్యక్తిది..."


రేఖ చెప్పడం ఆపింది.

ప్రొఫెసర్ హోరేస్ దా ముఖం సీరియస్‌గా మారింది.

"కాని— ఇంకా నాకా అనుభవం కావాలి— నేను మళ్ళీ అక్కడకు వెళ్ళాలనుకుంటున్నా— కాని నాకు ఎటువంటి 'ప్రీటెక్స్' లేదు— పాయింటు అది కాదు— నా శరీరంలో పెరుగుతున్న ప్రాణిని వుంచుకోవాలా— తీసెయ్యాలా—"

రేఖా అడిగింది మథన పడుతూ—


"ఇటువంటివి పురాణాల్లో జరిగాయి. బీజం జబ్బుదయినప్పుడు అరువు తెచ్చుకున్న విత్తనాలతో పంట పడించుకోవచ్చు... ఇంకో ఛాయిస్, భూమి ని బంజరు పెట్టడం— దానివల్ల ఎవరికీ లాభంలేదు. ఇది జీవితంలో ఒకేసారి పండే పంట— గట్టిగా




## రావణరేఖ ఫీడ్ బాక్—1 ఫలితం

విజేతలు: 1.ఎ.విజయభాస్కర్ (అనంతపురం) 2.పి.స్వర్ణలత (రాజమండ్రి) 3.జి.మాధవి (విశాఖపట్నం) 4.మేక రాధిక (మచిలీపట్నం) 5.ఎస్.శ్రీనివాసు (విజయవాడ)

(ఫీడ్‌బాక్—2 ఫలితం వచ్చేవారం)





**డెడ్ చీప్**

"ఈ హేంగర్ ఎంతయ్యా?"

"అయిదు రూపాయలు"

"ఇంకా చీప్‌లో వుంటే ఇవ్వయ్యా!"

"ఇది మూడు రూపాయలు."

"అబ్బ ఖరీదు ఎక్కువే ఇంకా డెడ్ చీప్‌లోది ఇవ్వయ్యా!"

"... ..."

"ఇదేమిటి మేకు ఇచ్చావు!"

"డెడ్ చీప్‌లో కావాలన్నారు కదా! ఇది పావలా గోడకి కొట్టి తగిలించుకోండి..."

—ఉమాహరి

ఫీలవకుండా మీకు లభించిన అదృష్టాన్ని దాచుకోండి—"

"మరి ఆయనకు చెప్పాలా?— ఆయన ఆనందంతో వేలమీద కాలు ఆన్చుకోవడం లేదు—"

ప్రొఫెసర్ హేరేన్ ముఖం మీద ఏవో నీడలు.

"అవసరం లేదు— అబద్ధం చెప్పి విషం తాగిస్తే అమృతమనుకుని చిరంజీవులవుతారు— నిజం చెప్పి అమృతమిచ్చినా ఫలితం వుండదు— అదే మనిషి మనసు—"

రేఖ లేచింది దీర్ఘంగా నిట్టూర్చి అంది. "మీరు నాకు చాలా సహాయం చేసారు—"

ప్రొఫెసర్ హేరేన్ దా గబగబా తన కారు ఎక్కి ఇంటికి వెళ్ళిపోయాడు.

రేఖ అతని గదిలోనుంచి వస్తూ, చిందించిన చిరుమందహాసం హేరేన్ చూసి వుండడు. అలా చూసుంటే అతనికి అనుమానం వచ్చేదేమో!

రేఖ ఇంటికి వచ్చేసింది. కడుపుకు కట్టుకున్న గుడ్డలు విప్పేసింది.

సన్నటి ఆమె నడుము బహిర్గతమైంది.

రేఖ భర్త అడిగాడు— "సక్సెస్?"

"అనుకుంటూ— నాకే ఆశ్చర్యం వేసింది— నా నటన చూసి— ప్రొఫెసర్ కదా నా కవిత్వం కొంతయితే తన పైత్యం కొంత కలుపుకుని అసలు కథ తెలుసుకొనే వుంటాడు. అసలు పిల్లలేరీ—"

"వాళ్ళు ముగ్గుర్నీ సర్కస్‌కి పంపాను— ఏ స్టోరీ వంటరిగా చిందామని—"

"అమిత్ అమృతాల విషయం ఈ పాటికి హేరేన్‌కి తెలిసి వుంటుంది—" రేఖ భర్త అన్నాడు.

"అమృతా తన కథ నాకు చెప్పకుండా వుండవలసింది. తను ప్రొఫెసర్ పెళ్ళాడేసరికి తన వయస్సు ఇరవై రెండని. ప్రొఫెసర్ వయస్సు ముప్పై ఏడని. తన శరీరం ప్రొఫెసర్ కంటే అమిత్‌కే ఎక్కువ స్పందిస్తుందని— అతని వల్లే తనకు సంతానం—"

రేఖ మాటలను అడ్డుకుంటూ అన్నాడు ఆమె భర్త—

"నీతో గొడవపడి తప్పుచేసింది అమృత—"

"అది మూడో తప్పు—"

"ఎలా—"

"ప్రొఫెసర్ వయస్సు తెలిసిన తర్వాత పెళ్ళివద్దని చెప్పకుండా చేసింది— మొదటి తప్పు— అమిత్‌తో తన పరిచయం, తన రహస్య ప్రణయం, నాకు చెప్పడం రెండో తప్పు— నాతో బద్ధ విరోధం పెంచుకుని, నన్ను అవమానించడం మూడో తప్పు—"

రేఖ కళ్ళు మూసుకుంది.

ప్రొఫెసర్ హేరేన్ దా— అమృతాలు ఇప్పుడు ఏ పరిస్థితుల్లో వుంటారు?

ఆ వూహే ఆమెకు మధురంగా వుంది...

*


మీ భవిశ్యత్తును తెలుసుకొండి ★ భవిశ్య ఫోన్

వారఫలాలు

☎ 001 609 936 30 + ☐☐

పైన ఇచ్చిన మొత్తం పదకొండు అంకెలకు మీ సూర్యరాశికి ఎదురుగా ఇచ్చిన రెండు అంకెలను కలిపి వరుసగా డయల్ చేయండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 51 మేషం | 52 వృషభం | 53 మిథునం | 54 కర్కాటకం | 55 సింహం | 56 కన్య |
| 57 తుల | 58 వృశ్చికం | 59 ధనుస్సు | 60 మకరం | 61 కుంభం | 62 మీనం |

టారట్
జాతక ఫలాలు

ఇది జాతక ఫలాలను చెప్పే ప్రాచీన పద్ధతి. మీరు అడిగే నిర్దిష్టమైన ప్రశ్నలకు సమాధానాలు యిస్తుంది.

ఫోన్ చేయండి:
001 609 936 3065

రాశి కలయిక

మీరు, మీ జీవిత భాగస్వామి ఎంత అన్యోన్యంగా ఉంటారు?

ఫోన్ చేయండి:
001 609 936 3063

ఇది ఇంటర్నేషనల్ కాల్. నిర్దిష్టమైన ధరలు వర్తిస్తాయి వరల్డ్ ఫోన్